# Swasth Nari Swashakati Abhiyan for women's health protection : DK Aruna

సాక్షి

## మహిళల ఆరోగ్య శ్రేయస్సుకు ప్రధాని మోదీ కృషి

- ఎంపీ డీకే అరుణ



రోగులతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**బీబీనగర్:** మహిళల ఆరోగ్య శ్రేయస్సుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్‌ను ప్రవేశపెట్టారని ఎంపీ, ఎయిమ్స్ బోర్డు మెంబర్ డీకే అరుణ అన్నారు. స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్‌లో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎయిమ్స్‌లో అందుతున్న వైద్య సేవలు, వసతుల పట్ల రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహంత శాంతసింగ్, డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్‌తో సమావేశమై స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్‌లో భాగంగా కొనసాగుతున్న క్యాంప్‌లు, కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఆమె మాట్లాడుతూ.. స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్‌లో భాగంగా మహిళలకు మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు, ఉచితంగా అనేక రకాల టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. ఎయిమ్స్‌లో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి 9,400మంది మహిళలు టెస్టులు చేయించుకున్నారని పేర్కొన్నారు. నిరుపేదలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ఎయిమ్స్ లక్ష్యమని, ఆదిశగా ఎయిమ్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట బీజేపీ నాయకులు వెముల అశోక్, జగన్మోహన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, నరోత్తమరెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

27/09/2025 | Yadadri District | Page : 2
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# మహిళల ఆరోగ్యమే మహాభాగ్యం

- స్వస్త్ నారీ సశక్త్ పరివార్ మహిళల పాలిట గొప్పవరం
- బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

బీబీనగర్, సెప్టెంబర్ 26: 'మహిళల ఆరోగ్యమే మహాభాగ్యం. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ మహిళల పాలిట గొప్పవరం' అని బీబీనగర్ ఎయిమ్స్ బోర్డు మెంబర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 40 ఏండ్లు దాటిన ప్రతి మహిళా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చిన ప్రధాని మోదీ, హెల్త్ మినిస్టర్ జేపీ నడ్డాకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎయిమ్స్ బోర్డు మెంబర్‌గా నియమితులైన ఎంపీ డీకే అరుణ శుక్రవారం తొలి సమావేశంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంతాసింగ్, డిప్యూటీ డైరెక్టర్ బిపిన్ వర్గీస్, అధికారులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్, వేముల అశోక్, జగన్‌మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, ప్రభాకర్, మహేందర్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ

epaper.eenadu.net

# మహిళలకు వరం స్వస్థనారీ సశక్త్ పరివార్ : డీకే అరుణ

బీబీనగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారీ సశక్త్ పరివార్ కార్యక్రమం మహిళల పాలిట గొప్ప వరమని బీబీనగర్ ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. సేవా పక్షోత్సవాల్లో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని శుక్రవారం ఆమె సందర్శించారు. బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాన్ని, ఎయిమ్స్ డైరెక్టర్ అహేంతం సాంతాసింగ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. స్వస్థనారీ సశక్త్ పరివార్ కింద అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించిన బ్రోచర్ రోగులకు అందజేశారు. సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల్లో ఉన్న రుగ్మతలు తెలుసుకునేలా ప్రత్యేక వైద్య పరీక్షలు చేస్తున్నారని వెల్లడించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఇప్పటి వరకు 9,400 మందికి పరీక్షలు చేశారన్నారు. బోర్డు మెంబర్‌గా ఎంపీ డీకే అరుణ నియామకం తర్వాత శుక్రవారం తొలి సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ అహేంతం సాంతాసింగ్, మెడికల్ పర్యవేక్షకుడు అభిషేక్ అరోరా, డీబీ బిపిన్ వర్గీస్, భాజపా జిల్లా అధ్యక్షుడు అశోక్, భాజపా మండల అధ్యక్షుడు సదానందం, రాష్ట్ర నాయకులు వీరేశం, జిల్లా నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వైద్యులు సంగీత సంపత్, అన్నపూర్ణ, స్వర్ణలత, సింధు, అల్కా, దుర్గేశ్, శశాంక్ పాండా, ప్రశాంత్ పాల్గొన్నారు.



బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీబీనగర్ ఎయిమ్స్ బోర్డు సభ్యురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

Date : 27/09/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 02

# మహిళ ఆరోగ్యమే మహా భాగ్యం

మహిళ ఆరోగ్యం బాగుండాలని ఆలోచిస్తున్న నాయకుడు ప్రధాని మోదీ స్వస్త్!!
నారీ సశక్త్!! పరివార్ మహిళల పాలిట గొప్పవరం.బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ.ఎయిమ్స్ !! బోర్డు మెంబర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ







**బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** మహిళ ఆరోగ్యమే మహాభాగ్యమని, స్వస్త్!! నారీ సశక్త్!! పరివార్ మహిళల పాలిట గొప్పవరమని బీబీనగర్ ఎయిమ్స్ !! బోర్డు మెంబర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ !!లో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ !! పరివార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే మహాభాగ్యమని ఆలోచిస్తున్న నాయకుడు ప్రధాని మోదీ అన్నారు. మహిళల గురించి ఆలోచించి ఇంత గొప్ప ప్రోగ్రామ్ మొదలు పెట్టారన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ తీసుకొచ్చారన్నారు. మహిళల్లో ఉన్న అనేక రుగ్మతలకు తెలుసుకునేలా ప్రత్యేక వైద్యపరీక్షలు చేస్తున్నా రన్నారు. మహిళలు తమ తమ ఆరోగ్యం కోసం శ్రద్ధ వహించాలన్నారు. కుటుంబ పోషణలో పడి మహిళలు ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేయొద్ద న్నారు. 40 ఏళ్ళు దాటిన ప్రతి మహిళ ఈ వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా స్వస్త్!! నారి స్వశక్త్!! పరివార్ క్యాంపలు కొనసాగుతున్నాయన్నారు. స్వస్త్!! నారి సశక్త్!! పరివార్‌లో భాగంగా బీబీనగర్ ఏయిమ్స్‌లో ఇప్పటి వరకు సుమారు 9,400 మందికి టెస్టులు చేశారన్నారు. నిరు పేదలందరికి ఉచితంగా, తక్కువ ఖర్చుతో ట్రీట్మెంట్ అందించేందుకే ఈ ఏయిమ్స్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చిన ప్రదాని మోడీ, హెల్త్!! మినిస్టర్ జేపీ నడ్డాకు మహిళలందరి తరపున ప్రత్యేక ధన్యవాదదాలు తెలిపారు. అనంతరం ఎయిమ్స్ బోర్డు మెంబర్‌గా నియమితులైన ఎంపీ డీకే. అరుణ శుక్రవారం తొలి సమావేశం నిర్వహించారు. ఎయిమ్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహెంతం శాంతాసింగ్, డెప్యూటి డైరెక్టర్ బిపిన్ వర్గీన్, ఇతర ఎయిమ్స్ అధికారులతో సమావేశమై ఎయిమ్స్ నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సేవలు నిర్మాణ దశలో ఉన్న భవనాలు తదితర అంశాలపై చర్చించారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు వివరాలను అడగి తెలుసుకున్నారు. ఆమె వెంట నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్, వేముల అశోక్, జగన్‌మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్గౌడ్, మల్లేషం, రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, ప్రభాకర్, మహేందర్, సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య రక్షణకు

# స్వస్థ్ నారీ స్వశక్తి అభియాన్

బీబీనగర్, సెప్టెంబర్ 22 : మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎయిమ్స్ వైద్య అధికారులు తెలిపారు. స్వస్థ్ నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో రోగులకు నాన్-కమ్యూనికబుల్ డిసీజ్(ఎన్‌సిడి) స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. సాధారణ కార్డియోమెటబోలిక్ ప్రమాద కారకాలను గుర్తించడానికి ఈ స్క్రీనింగ్‌లో రక్తపోటు, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 300 మంది రోగులు పాల్గొనగా అందులో 70 మంది అధిక రక్తపోటు, 40 మంది మధుమేహాన్ని సూచించే రక్తంలో చక్కెరను కలిగి ఉండడం, 30 మంది ఈసీజీ అసాధారణతలను గుర్తించారు. పరీక్షల అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కొసం కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగమణి, నర్సింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు మందులను పంపిణీ చేస్తున్న ఎయిమ్స్ అధికారులు